క్లుప్తంగా

ఘనంగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి


దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: పట్టణ పరిధిలోని జీవీఎ స్వీఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీచర్ సీహెచ్ శశికళ మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో బి.త్రిమూర్తులు, చంద్రకళ, బొక్క భవాని, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

వేములదీవి వెంకన్నకు ప్రత్యేక పూజలు


ప్రత్యేకాలంకరణలో వేములదీవి వెంకన్న

నరసాపురం రూరల్: మండలంలోని వేములదీవి గ్రామం కాపుల కొడపలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తలనీలాలను సమర్పించడం, స్వామివారికి ఏడు వారాల ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు.

దేవస్థానం చైర్మన్లకు సత్కారం


వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్న దేవస్థానాల చైర్మన్లు

పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రంగా ప్రసిద్ధిచెందిన శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా కోరాడ శ్రీనివాసరావు, అలాగే యడ్లబజారులో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్‌గా కావలి శ్రీనివాసరావులు రెండో సారి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు స్వాగతం పలికి స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు రేలంగి నరసింహరావు (దున్ను) కూడా స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు రోటరీ క్లబ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పాలకొల్లు అర్బన్: రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు నూతన కార్యవర్గం ఆదివారం సాయంత్రం 5గంటలకు పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అధ్యక్షుడిగా పెనుమాక రామమోహన్‌రావు, కార్యదర్శిగా రావాడ సతీష్, కోశాధికారిగా ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ యల్లాప్రగడ కల్యాణ చక్రవర్తి, డా. సీహెచ్ సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్ తదితరుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు కార్యదర్శి రావాడ సతీష్ తెలిపారు.

తల్లి, కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

పాలకొల్లు అర్బన్: మండలంలోని చింతపర్రుకి చెందిన గూడవల్లి దుర్గాభవాని (29), ఆమె కుమార్తె బిందుహర్షిణి (8) ఈ నెల 10వ తేదీ నుంచి కనిపించుట లేదని గూడవల్లి చంద్రశేఖర శ్రీనివాస్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువుల ఇంట, తల్లిదండ్రుల ఇంటి వద్ద, మిత్రుల ఇళ్ల వద్ద వెదికినట్లు ఆచూకి లభించలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రూరల్ ఎస్సై ఎస్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): ఆషాఢ మాసం ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మెంటేవారితోట బాలత్రిపుర సుందరీదేవి అమ్మవారికి 108 రకాల స్వీట్స్, పండ్లతో పట్టణానికి వలవల కుటుంబ సభ్యులు, గొడవర్తి రామ శ్రీను దంపతులు అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించారు. మెంటేవారితోటలో సారె ఊరేగింపు నిర్వహించారు.

వీరవాసరం కనకదుర్గమ్మ ఆలయంలో..

వీరవాసరం: వీరవాసరం గ్రూపు ఆలయాల్లోని కనకదుర్గమ్మవారికి గ్రామస్తుల సహకారంతో శనివారం ఆషాడమాసం సారే సర్పించుకున్నారు. గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, నూకల కనకారావు, ఆలయ ఈఓ పులగం నారాయణరావు కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.


నరసాపురంలో ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


పి.పోలవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు


వేడంగిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

సేవ చేయడానికే జగనన్న సురక్ష


చించినాడలో లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్


కొత్తోటలో అర్హత పత్రాలను అందిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు


వల్లూరు జగనన్న సురక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

మొగల్తూరు: ప్రజలకు సేవలందించే కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమమని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శనివారం మండలంలోని కొత్తోట, కొత్తపాలెం సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా 11 రకాల ధ్రువపత్రాలను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కొత్తోటలో 335 కుల ధ్రువీకరణ, 298 ఆదాయ పత్రాలను, కొత్తపాలెంలో 194, కుల ధ్రువీకరణ,198 ఆదాయ పత్రాలను, రైస్ కార్డులు 8, ఫ్యామిలీ సర్టిఫికెట్ 1 అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో దర్బరేవు భూముల సమస్య పరిష్కరించినట్లుగానే కాళీపట్నం జమీందారి భూములు సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పడవల సత్యనారాయణ, లోకం నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు,కవురు సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు లింగం ఏసుబాబు, నాయకులు కర్రి ఏసుబాబు, పడవల ఏడుకొండలు, రేవు నారాయణ మూర్తి, లోకం నాని, నిప్పులేటి బోస్, రంగిశెట్టి ఏసు, తన్నీడి గిరి పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: అర్హత కలిగి సాంకేతిక లోపం, ఇతర కారణాల వల్ల నిలిచి పోయిన సంక్షేమ పథకాలు వందశాతం అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం సత్ఫలితాల నిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆయన శనివారం నరసాపురం పట్టణంలోని 12,13వ వార్డుల సచివాలయాలు, మండలంలోని చామకూరిపాలెం, పసలదీవి గ్రామాల్లోని సచివాలయాల వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, కౌన్సిలర్ సఖినేటిపల్లి ఉమా మహేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు మల్లుల సత్యనారాయణ, సర్పంచ్ బొక్కా రామస్వామి, భూసారపు జయ, చిట్టూరి కృష్ణ, అబిదా సుల్తానా, గుంపుల రాజారత్నం రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు

పాలకొల్లు అర్బన్: కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పటికీ నవరత్నాల పథకాలను ప్రజలకు యధావిధిగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు సచివాలయం వద్ద శనివారం సాయంత్రం జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులో పేర్లు నమోదు చేయాలని సచివాలయ సిబ్బందిని కోరారు. ఉప్పు, పప్పు ధరలు పెరిగాయంటూ ప్రజలను వంచిస్తున్న డ్రామా నాయుడు మాటలు విశ్వసించవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్టీ నాయకులు నక్కా ఇర్మియారాజు, నల్లి నాగరాజు, ఊటాల చిట్టిరాజు, పొనుకుమట్ల వీరాస్వామి, సబ్బే శ్రీను పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని హౌసింగ్‌బోర్డు సుభాష్‌చంద్రబోస్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో 11, 12 సచివాలయాలకు సంబంధించి నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, సచివాలయ కన్వీనర్ ఎంఎస్ వాసు, వార్డు ఇన్‌చార్జ్‌లు కావలి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, ఉప్పె పండుబాబు తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. వేడంగి గ్రామంలో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్ చెల్లబోయిన శారద, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, గ్రామకమిటీ అధ్యక్షుడు పేద్ర భక్తాంజనేయులు, ఏపీ హౌసింగ్‌కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు పాల్గొన్నారు.

అర్హులకు పెరుగులంక భూములు

యలమంచిలి: చించినాడ గ్రామంలో ఉన్న దళితులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన అర్హులందరికీ త్వరలోనే పెరుగులంక భూమిని పంచుతామని ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. చించినాడ గ్రామ సచివాలయం వద్ద శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేసవిలో గ్రామస్తులకు తాగునీటి ఎద్దడి రాకుండా ప్రధాన పంట కాల్వ నుంచి మంచినీటి చెరువు వరకు ప్రత్యేక పైపులైన్ వేసేందుకు రూ.41 లక్షలు మంజూరు చేయించినట్లు ఆయన చెప్పారు. ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ దంగేటి రాజమణి, ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి, ఉప సర్పంచ్ రుద్రరాజు బలరామకృష్ణ సూర్యనారాయణరాజు(చిన్న), సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సచివాలయ కన్వీనర్లు వడ్డి రారాజు, బర్రే బేబి శ్రీలక్ష్మి పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఉచ్చుల స్టాలిన్, ముదునూరి రంగరాజు, విప్పర్తి సాయిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌కే సాధ్యం

పోడూరు: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పి.పోలవరం, కవిటం-2 సచివాలయాల పరిధిలో శనివారం ×జగనన్న సురక్ష× సభలు నిర్వహించారు. ఈ సభల్లో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆయా కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకురాలు, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుగుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్‌లు కుచ్చర్లపాటి పద్మనాభరాజు, చుట్టుగుళ్ల పూర్ణిమ, నాయకులు పోతుమూడి రామచంద్రరావు, పిల్లి నాగన్న, పైడి ఏసుబాబు పాల్గొన్నారు.

చిత్త శుద్ధితో సీఎం జగన్ పాలన

పెనుగొండ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట మండలం వల్లూరు, పెనుగొండ మండలం సిద్ధాంతంల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా పారదర్శకంగా పాలన కోసం వలంటీర్లు ఏర్పాటు చేసి అర్హులైన పేదలకు సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి), ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, వై.వరలక్ష్మీ, బలువు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం జుత్తిగ, నత్తారామేశ్వరం, గరువు సచివాలయాల పరిధిలో ఆయా గ్రామ సర్పంచ్‌లు తమంపూడి వీర్రెడ్డి, వెలగల ధర్మారెడ్డి, ముదునూరి నాగరాజు అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో లబ్ధిదారులకు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ వి వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యురాలు కె.గౌరీ సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు మాంద్రు శాంతకుమారి పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం — పథకాలన్నీ తెలుస్తున్నాయి

వలంటీర్ల వ్యవస్థ వచ్చాక మాలాంటి పేదలకు ప్రభుత్వ పథకాలన్నీ తెలుస్తున్నాయి. ఆ పథకాలు పొందాలంటే ఏం చేయాలో వాళ్లు వివరించడమే కాకుండా మాకు సహాయం కూడా చేస్తున్నారు. ఇక మాలాంటి లంక గ్రామాల్లో వరదల సమయంలో వలంటీర్ల సేవలు గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అలాంటి వారిపై నిందలు వేయడానికి ప్రతిపక్ష నాయకులకు మనసెలా వచ్చిందో అర్థం కావడంలేదు.


వరద బాధితులకు ఆహారం అందిస్తున్న దృశ్యం

– చికిలే మంగామణి పెదలంక

ఆస్పత్రికి వెళ్లి మరీ పింఛన్ అందజేశాం



17వ వార్డుకు చెందిన వైవి సత్యనారాయణ అనే వృద్ధునికి వృద్ధాప్య పింఛన్ అందించే వాళ్లం. అనారోగ్య రీత్యా గుంటూరులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒంటరిగా అంత దూరం వెళ్లాలంటే భయమేయడంతో వెనుకడుగు వేశాను. జ్యోతి అసలే ఆపదలో ఉన్నారు. ఇలాంటి సమయంలో వారికి ఈ పెన్షన్ ఎంతో అవసరం ఉంటుంది. ఇద్దరమూ వెళదామని ధైర్యం చెప్పడంతో ఇద్దరం కలిసి వెళ్లి ఫించన్ అందించి వచ్చాను. ఇలా మూడు పర్యాయాలు వెళ్లి అందజేశాం. ఇలాంటి సేవలు అందిస్తుంటే మాపై నాయకులు విమర్శలు చేయడం బాధిస్తుంది.

– మేకా లావణ్య, శెట్టి జ్యోతి, వలంటీర్లు, 17వ వార్డు

డిజిటల్ విద్యకు పెద్దపీట


శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ ఆర్ వెంకటరమణ

నరసాపురం రూరల్: డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఆర్ వెంకటరమణ అన్నారు. డిజిటల్ టెక్నాలజీ పై గత 10 రోజులుగా స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్యామ్‌సుందర్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యలో వినూత్న, విప్లవాత్మక మార్పులను డిజిటల్ టెక్నాలజీ తీసుకు వస్తుందన్నారు. గతేడాది 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్స్ ఇవ్వడం ద్వారా డిజిటల్ టెక్నాలజీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుటిందన్నారు. ఈ ఏడాది ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాటిని ఏవిధంగా వినియోగించి విద్యార్థులకు డిజిటల్ విద్య అందించాలనే అంశంపై ఉపాధ్యాయులకు ఈ శిక్షణను ఇచ్చామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నరసాపురం, మొగల్తూరు, పోడూరు, ఆచంట, పెనుమంత్ర మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజులు చొప్పున 10 రోజుల పాటు బైజ్యూస్ కంటెంట్‌పై డిజిటల్ విద్యాబోధన పై శిక్షణ ఇచ్చామని కోర్సు కో ఆర్డినేటర్ ఏఎంవో జాన్ ప్రభాకర్ అన్నారు. శిక్షణలో రీసోర్స్ పర్సన్‌లుగా తులసీరాజు, శ్రీనివాసు తదితరులు పాల్గొని శిక్షణను ఇవ్వడంతో పాటు ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు పిల్లి పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్, కళాశాల కరస్పాండెంట్ కొండవీటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే క్రైస్తవులకు గౌరవం

ఉండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే క్రైస్తవులకు సముచిత గౌరవం లభిస్తోందని వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడి ద జాన్సన్ అన్నారు. శనివారం ఉండి మండలం చెరుకువాడలో నిర్వహించిన మండల పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. యెరూషలేం యాత్రకు కూడా ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే మండలంలోని పాస్టర్లకు ఇన్సూరెన్స్‌లు కట్టే ఏర్పాటు చేసి, తానే స్వయంగా 50 శాతం చెల్లిస్తానని జాన్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాన్సన్ దంపతులను పాస్టర్లు సత్కరించారు. ఈలి దేవి డ్మార్క్, ఎస్.వరదానం, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండి: రొయ్యల ట్రే మెడపై పడిన కూలీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేశవరానికి చెందిన నల్లి కుటుంబరావు(59) ఈ నెల 13న కోలమూరుకు చెందిన రైతు కూనపరాజు రామచంద్రరాజు రొయ్యల చెరువు పట్టుబడికి వచ్చాడు. ట్రేలు మోస్తుండగా తలపై ఉన్న ట్రే జారి మెడపై పడడంతో గాయపడ్డాడు. మృతుని కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మాజీ ఎంపీపీ జయలక్ష్మి మృతి

ఉండి: అనారోగ్యంతో భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న ఉండి మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకురాలు గడి జయలక్ష్మి శనివారం మృతి చెందారు. జయలక్ష్మికి భర్త, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

జాబ్ మేళాకు అనూహ్య స్పందన


జాబ్‌మేళాలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని భూపతిరాజు రామచంద్రరాజు అండ్ గోపాలకృష్ణంరాజు ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. చదువు పూర్తయిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కళాశాల యాజమాన్యం పలు కంపెనీల హెచ్‌ఆర్‌లను సంప్రదించి ఉద్యోగాలు కల్పించడం కోసం కళాశాల యాజమాన్యం చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఉద్యోగాలకు ఎంపికన వారికి నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల నుంచి 1069 మంది హాజరయ్యారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌ను కళాశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, కళాశాల చైర్మన్ కారుమూరి వెంకట నరసింహరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామరాజు, ప్రిన్సిపాల్ డా.డి వెంకటేశ్వరరావు, ఇంపాక్ట్ హెచ్‌ఆర్ ప్రతినిధులు టి పవన్‌కుమార్, ఎస్ మాధవ్ వర్మ, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి


కాళీపట్నంలో రోగులకు మందులు అందిస్తున్న దృశ్యం

మొగల్తూరు: ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాళీపట్నానికి చెందిన హెర్మోన్ లివింగ్ వాటర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు రెవరెండ్ జోషఫ్‌రాజు కోమనపల్లి, రెవరెండ్ స్వర్ణగీత కోమనపల్లి కోరారు. శనివారం కాళీపట్నంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వారు మాట్లాడి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నికోలస్ ఇశ్రాయేలు (జనరల్), డాక్టర్ సురేఖ నికోలస్ కోమనపల్లి (క్లినికల్ కార్డియాలజీ), డాక్టర్ ఆర్.దేవి శిరీషలు కంటి వైద్య నిపుణలు సుమారు 400 మందిని పరీక్షించారు. వీరిలో 190 మందికి కళ్లజోళ్లు అవసరం కాగా, 20 మందికి ఆపరేషన్లు చేయాలని, మిగిలిన వారికి ఈసీజీ పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

జనం లేక బస్సు యాత్ర వెలవెల

మొగల్తూరు: టీడీపీ నిర్వహిస్తున్న భవిష్యత్‌కు గ్యారెంటీ బస్సు యాత్రకు జనం లేక వెలవెలబోయింది. శనివారం నరసాపురం నుంచి ర్యాలీగా తరలివచ్చిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌కు సభకు వచ్చే సమయానికి జనం లేక నాయకులు విస్తుపోయారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు మాజీ మాజీమంత్రులు మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డిపైనే ఆరోపణలు చేశారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఏం చేశామో? చెప్పక పోవడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.